ఎత్తిపోతలను పూర్తిచేసి సాగునీరందిస్తాం

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

కర్నె తండా లిఫ్ట్ పనులను పరిశీలిస్తున్న చిన్నారెడ్డి

ఖిల్లాఘణపురం, జూలై 8 : కర్నెతండాలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తిచేసి రైతులకు సాగునీరు అందిస్తామని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. మండల పర్యటనలో భాగంగా సోమవారం ఆయన కర్నెతాండ లిఫ్ట్ పనులను పరిశీలించారు. ముందుగా లిఫ్ట్ పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరందించేలా చొరవ తీసుకోవాలన్నారు. అంతకు ముందు మండలంలోని దొంటికుంటతాండా సమీపంలో ఉన్న మోడల్ స్కూల్ పరిశీలించి మోడల్ స్కూల్‌లో కావాల్సిన మౌలిక వసతుల కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణ చర్యలు

- జోగుళాంబ గద్వాల ఎస్పీ తోట శ్రీనివాసరావు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూలై 8 : ప్రజల శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు చేసినా తక్షణమే పోలీసులు చర్యలు చేపడుతారని ఎస్పీ తోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 18 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకొని ఆయా స్టేషన్ పోలీస్ అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు పైరవీ లు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల ను వినియోగించుకోవాలని సూచించారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

- ముగిసిన కృష్ణసాగర్ పాదయాత్ర

జిల్లా కేంద్రంలో మొక్కలు నాటుతున్న కృష్ణసాగర్

వనపర్తి టౌన్, జూలై 8 : పర్యావరణ పరిరక్షణ ధ్యేయం కోసం పాదయాత్ర చేపట్టానని సాగర్ స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు కృష్ణసాగర్ అన్నారు. సోమవారం పాదయాత్ర ముగింపు సందర్భంగా జిల్లా కేం ద్రంలో 5 మొక్కలను నాటారు. అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు 15రోజులపాటు ఒక్కో ప్రాంతంలో మొక్కలు నాటు తూ పర్యావరణ పరిరక్షణ కోసం చైతన్యం కలిగించానని కృష్ణసాగర్ చెప్పారు. ఈ పాద యాత్ర ముగించుకొని వనపర్తికి వస్తున్న సందర్భంగా మరో 5 మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీర్ల బాలరాజు, రాంబాబు, రాజశేఖర్ ఉన్నారు.

సెల్‌టవర్ అనుమతులను రద్దు చేయాలి

గద్వాల అర్బన్, జూలై 8 : జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో ప్రైవేట్ సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటుకు అనుమతులను వెంటనే రద్దు చేయాలని 15వ వార్డు కౌన్సిలర్ బంగి ప్రియాంక , వార్డు ప్రజలు కలెక్టర్‌ను కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాలనీ మధ్యన సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటు చేయడంతో పలు అనారోగ్య, ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు లేని ప్రదేశాల్లో టవర్ ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు సుదర్శన్, కుర్మన్న, రాజేశ్ తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

వనపర్తి టౌన్, జూలై 8 : విదేశీ విశ్వవిద్యాలయాల్లో పీజీ , పీహెచ్‌డీ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే మైనార్టీ విద్యార్థుల నుంచి విదేశీ విద్య ఉపకార వేతనానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి పద్మావతి సోమవారం ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులు జనవరి 1, 2024 నుంచి జూలై 31, 2024 మధ్యలో విదేశీ విద్యాలయాల్లో అడ్మిషన్ పొంది ఉండాలని, విద్యార్థుల కుటుంబ ఆదాయం రూ.5లక్షల లోగా ఉండాలన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు రూ.20లక్షల ఉపకార వేతనంతోపాటు విమాన ప్రయాణ ఖర్చులకు రూ.60వేలు ఇస్తారని తెలిపారు. ఈనెల 8 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు అనంతరం హార్డ్ కాపీలను అటెస్టెడ్ చేసి రెండు సెట్‌లను ఐడీఓసీ, రూమ్ నంబర్ 207, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో 72078 54914, 08545-232500 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి

గద్వాలటౌన్, జూలై 8 : ప్రభుత్వం ప్రకటించిన ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆశలు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళకు ఆశలు వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నో ఏండ్లుగా ఆశలుగా పనిచేస్తూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించామని గుర్తుచేశారు. అందుకు గానూ తమకు ప్రత్యేక వెయిటేజీ ఇచ్చి ఏఎన్ఎంలుగా నియమించాలన్నారు. కార్యక్రమంలో ఆశాలు సులోచన, శివమ్మ, జ్యోతి, లక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, NAYEEMUNNISA BEGUM, W/o MOHAMMED ABID HUSSAIN, R/o H.No.11-49 Station Road, Ganesh Colony, Kothakotta, Wanaparthy Dist, My old name is NAYEEMUNNISA, I have changed Name as NAYEEMUNNISA BEGUM, W/o MOHAMMED ABID HUSSAIN.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచొద్దు

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోశ్

ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోశ్

గద్వాల, జూలై 8 : ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోశ్ అధికారుల ను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి కలెక్టర్ 45ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్‌ను కలెక్టర్ తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం వచ్చిందన్నారు. ఈ మేరకు ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం కోసం దరఖాస్తులు స్వీకరిస్తుందన్నారు. కార్యక్రమంలో 33జిల్లాల నుంచి 3వేలకు పైగా ఆవిష్కరణలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆవిష్కర్తలు దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 91006 78543 నెంబర్‌కు పంపవచ్చన్నారు. దరఖాస్తులో పేరు, ఆవిష్కరణ ఊరు, వయస్సు, ఫొటో, వృత్తి, మండలం ఆవిష్కర్త పేరు, 100పదాల్లో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు పంపాలన్నారు. దరఖాస్తులు పంపేందుకు చివరి తేదీ 3ఆగస్టు 2024, ఇతర వివరాలకు తెలుసుకునేందుకు వాణి బుద్ధారావు మేనేజర్ రాష్ట్ర ఇన్నోవేషన్ 9441191829, pr-tsic@ telangana.gov.in సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

ధరూర్, జూలై 8: పీహెచ్‌సీలో వైద్యసిబ్బంది ఎల్లవేళ లా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ సంతోశ్ అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టిక, స్టాక్‌రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీకి వైద్యం కోసం వచ్చిన రోగులతో మా ట్లాడి దవాఖానలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరాతీశారు. దవాఖానకు రోజు ఎంతమంది రోగులు వస్తున్నారు, ఇన్‌పేషేంట్‌ల వివరాలపై ఆరా తీశారు. పీహెచ్‌సీలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వందశాతం సాధారణ కాన్పులు చేయాలన్నారు. వానకాలం ప్రారంభమైన దృష్ట్యా ప్రజలు సీజనల్‌వ్యాధుల బారిన పడకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి డెంగీ, మలేరియా లాంటి వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఫార్మసి స్టోర్ పరిశీలించడం తోపాటు ల్యాబ్‌లో చేసే టెస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టాక్ రిజిస్టర్, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల స్టా క్‌ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు వెంకట్‌రాజు, వైద్యసిబ్బంది ఆనందయ్య, శ్రీహరి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ఇంటింటా ఇన్నోవేషన్

ఇంటింటా ఇన్నోవేటివ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 8 : మన చుట్టూ ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు నూతన ఆవిష్కరణలపై తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేశ్‌తో కలిసి ఇంటింటా ఇన్నోవేటర్ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు తెలిపారు. ఉత్తమ ఆవిష్కరణలకు ఆగస్టు 15వతేదీ అవార్డు ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ ఏడాది సరికొత్తగా ఇన్నోవేషన్ మిత్ర పేరుతో నిపుణులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సహికులు 100పదాలతో తాము రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, ఆవిష్కరణలపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణవి నాలుగు ఫొటోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు , వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3వ తేదీలోగా 9100678543 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9441191829 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ నగేశ్

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యాక్రమంలో జెడ్పీసీఈవో యాదయ్యతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయాశాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు అందజేశామని, వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్నోవేటివ్ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

మంచినీటి సమస్యను పరిష్కరించాలి

అమరచింత, జూలై 8 : పట్టణంలోని ఆరోవార్డు బీసీ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని కాలనీకి చెందిన కాంగ్రెస్ నా యకులు కుర్వ రఘు, సీపీఎం నాయకులు దామోదార్ వాట్సాప్ గ్రూప్‌లో సోమవారం వార్తను వైరల్ చేశారు. దీంతో కౌన్సిలరు మాధవి భర్త సురేశ్‌తో పాటు కాలనీవాసులు, నారాయణ, శివ, శేఖ ర్, ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ నూరుల్ నదీబ్‌ను కలిసి మంచినీటి సమస్యను తీర్చాలని మొర పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ కాలనీలో సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

భగవద్గీతపై ప్రచారం

గోపాల్‌పేట, జూలై 8 : త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదిక వనపర్తి ఆధ్వర్యంలో సోమవారం రేవల్లి మండలంలోని కేశంపేట గ్రామంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన భగవద్గీతపై ఇంటింటి ప్రచారం చేశారు. సురేశ్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

పేద విద్యార్థుల సహకారం అందిస్తా..

పెద్దమందడి, జూలై 8 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యకు తనవంతు సహకారం అందిస్తానని తెలంగాణ జనసమితి పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి సాయికుమార్‌రెడ్డి అన్నారు. అల్వాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు శ్రావణిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యాసామగ్రి సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమాదేవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కొత్తకోట, జూలై 8 : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, పాలెం జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీ కావడంతో సోమవారంవారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మలాదేవి, శ్రీదేవి, మాధవి, లక్ష్మీనారాయణగుప్తా, రఘురాం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

వనపర్తి టౌన్, జూలై 8 : వానకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని హెల్త్ అసిస్టెంట్ గంధం రాజు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌక్‌లో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలికల వసతి గృహాలు, స్కూల్ రూంలో జిల్లా ఏఎల్‌వో టీమ్ ఆధ్వర్యంలో దోమల నివారణ ద్రావణం పిచికారీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌమ్య, స్టాఫ్ నర్స్ భవానీ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం

కొలువుదీరిన పీర్లు

అమరచింత, జూలై 8 : కుల మతాలకు అతీతంగా ప్రజలు నిర్వహించుకునే మొహర్రం ఉత్సవాలు సోమవారం నుంచి మండల కేంద్రంతో పాటు మాస్తీపూర్, నందిమల్ల, సింగంపేట గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముస్లింలు ఆదివారం రాత్రి నెలవంక కనిపించిన వెంటనే పీర్ల పెట్టెలకు ప్రత్యేక ప్రార్థనలు చేసి పీర్లను కొలువుదీర్చారు. సోమవారం ఉదయం ఆయా మసీదుల ఎదుట గుంతలను తీయించి మొహర్రం ఉత్సవాలను ప్రారంభించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట, జూలై 8 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను రక్షించుకోవాలని సూచించారు. అనంతరం కానాయపల్లి శివారులో ఆయన మొక్కలు నాటారు. అలాగే శంకరసముద్రం కుడి కాల్వ 19వ ప్యాకేజ్‌కు సాగు నీరందించే మోటార్ల మరమ్మతు కోసం రూ. 5లక్షల ప్రొసిడింగ్‌ను కనిమెట్ట రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, మేస్త్రీ శ్రీను, పీజేబాబు, వేముల శ్రీనివాస్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, బీచుపల్లి, శేఖర్‌రెడ్డి, యాదగిరి, గుంతరమణ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

గోపాల్‌పేటలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, జూలై 8 : జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలో ఆయా మండల కేంద్రాలు, గ్రామాల్లో ఉమ్మడి మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో, అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గీయులు వేర్వేరుగా వైఎస్ఆర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ నాయకులు స్థానికంగా ఆయ న చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, పెద్దమందడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెంటన్నయాదవ్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శారద, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 13 ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ రక్షితా మూర్తి

వనపర్తి టౌన్, జూలై 8 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 13 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రక్షితా మూర్తి తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆమె స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ ఫిర్యాదులు 4, పరస్పర గొడవల ఫిర్యాదులు 6, భార్యాభర్తల గొడవల ఫిర్యాదులు 3 మొత్తం 13 ఫిర్యాదులు అందాయని ఎస్పీ చెప్పారు.

కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్

సర్వేలో మాట్లాడుతున్న సాగర్

మదనాపురం, జూలై 8 : తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు రుణార్హత కార్డులతోపాటు రైతు భరోసా అందజేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. మండలంలోని అజ్జకొల్లులో కౌలు రైతుల సర్వే సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంకుల సర్వే ప్రకారం 24లక్షల మంది కౌలు రైతులు 35లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేస్తున్నారని కేసీఆర్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. అలాగే రెండు సంవత్సరాల పాటు రుణార్హత కార్డులను సైతం ఇచ్చి రూ.23 కోట్లు రుణాలను ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణార్హత కార్డులతో పాటు, రైతు భరోసా, కౌలు రైతులకు పంట రుణాలు, పంటల బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సర్వే కార్యక్రమంలో వెంకట్‌రాములు, చెన్నయ్య ఉన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

అమరచింత, జూలై 8 : మండలంలోని చంద్రనాయక్ తండాలో ఇండ్ల మధ్యలో ఉన్న పైప్‌లైన్ తగాదాలో ఇరువర్గాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి 11మందిని బైండోవర్ చేసినట్లు అమరచింత ఎస్సై సురేశ్ తెలిపారు. వానకాలంలో వచ్చే మురుగు రోడ్డుపై పారకుండా ఉండేందుకు ఇండ్ల మధ్యలో పైప్‌లైన్ వేసుకునేందుకు ఒకరి మాట ఒకరి వినకపోవడంతో మాట మాట పెరిగి గొడవ జరిగిందన్నారు. దీంతో ఇరువర్గాల వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బోధనతో విద్యార్థులకు క్రమశిక్షణ

వడ్డేపల్లి, జూలై 8 : బోధనతో విద్యార్థులకు క్రమశిక్షణ వస్తుందని హెచ్ఎం దేవేందర్ అన్నారు. మండలంలోని కొంకల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 12ఏండ్లుగా ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం వెంకటనర్సమ్మను గ్రామస్థులు పూలమాల వేసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగేశ్వర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 8 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి మాణిక్యరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో తాసీల్దార్ ధరణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిశోర్, రాజేశ్‌సాగర్, పరశురామ్ ఉన్నారు.

రోడ్డు బాగు చేయాలని వినతి

అయిజ, జూలై 8 : పట్టణంలోని 17వ వార్డులోని మాధవ్ థియేటర్ నుంచి కొత్తబస్టాండ్ సమీపంలోని మెయిన్‌రోడ్డు వరకు రోడ్డుపై పెరిగిన ముళ్లపొదలను తొలగించి రోడ్డును బాగుచేయాలని మున్సిపల్ చైర్మన్ దేవన్నను కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రోడ్డుపై ఉండే ముళ్ల పొదలు తొలగించి రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎల్ వోసీ అందజేత

గద్వాల, జూలై 8 : జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం కేటీదొడ్డి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన రాజుకు మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.లక్షా 10వేల ఎల్‌వోసీని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిమ్మప్ప స్వామికి వెండి వితరణ

మల్దకల్, జూలై 8 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర (తిమ్మప్ప) స్వామికి సోమవారం బెంగళూర్‌కు చెందిన జయశ్రీరామన్ననాయక్ దంపతులు 100 గ్రామాలు వెండిని వితరణ చేశారు. వెండిని ఆలయ అర్చకుడు రవిచారి, మధుసూధనాచారి స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రహ్లాదరావు, ఈవో సత్యచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వసతి సముదాయాలు ఏర్పాటు చేయాలి

అయిజ, జూలై 8 : పట్టణంలో ప్రభుత్వ వసతి గృహ సముదాయాలను ఏర్పాటు చేసి గ్రామీణ పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సంతోశ్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో బీజేపీ నాయకులతో కలిసి ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో రామాంజనేయులు, వెంకటేశ్వర్‌రెడ్డి, దేవదాస్ ఉన్నారు.

జ్యోతిబసుకు ఘన నివాళి

వనపర్తి టౌన్, జూలై 8 : పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమ